తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
29 జూన్ 2024
పేజీలు : 08
Follow :






# తెగిపడ్డ వలస కార్మికుల శరీర బాగాలు

## అడుగడుగునా మాంసపు ముద్దలే..



### రక్తసిక్తమైన ఘటన స్థలి

- ఒళ్ళు జలదరించే భయానక దృశ్యాలు
- సౌత్ గ్లాస్ కంపెనీలో ఘోర ప్రమాదం
- ఐదు గురు మృతి
- ఆటో క్లేవ్ కంప్రెసర్ పేలడంతో 15 మందికి తీవ్ర గాయాలు
- చెల్లా చెదురుగా పడ్డ శరీర భాగాలు
- గుర్తు పట్టలేని స్థితిలో మృత దేహాలు
- చనిపోయినవారంతా ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలే

**షాద్ నగర్ (జనంసాక్షి) :**
పొట్ట చేత పట్టుకొని ఇతర రాష్ట్రాల నుండి కూలి పనులకు వచ్చిన వలస కార్మికులు అనంత లోలాలకు వెళ్లిపోయారు..వారి శరీర భాగాలు సైతం గుర్తు పట్టలేనంత దిన స్థితిలో ఒక బయాందోళనక వాతావరణం నేలకొంది..ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలంలోని బూర్గుల గ్రామ శివారులో చోటు చేసుకుంది.. వివరాల్లోకి వెళితే బూర్గుల గ్రామా శివారులో సౌత్ గ్లాస్ కంపెనీ లో సుమారు 150 మంది కార్మికులు పనిచేస్తున్నారు.. అయితే శుక్రవారం సాయంత్రం ఉన్నట్లు ఉండి భారీ శబ్దం తో పెద్ద పేలుడు సంభవించింది. దీంతో ఒక్క సారిగా చుట్టుపక్కల వారు భయాందోళన స్థితిలోకి వెళ్లిపోయారు.

**కంప్రెసర్ పేలడంతో...**
సౌత్ గ్లాస్ కంపనీ కార్మికులు అందరూ తమ పనిలో నిమగ్నమై ఉండగా కంప్రెసర్ వద్ద 20 మంది కార్మికులు పని చేస్తున్నారు.అయితే ఆటో క్లేవ్ కంప్రెసర్ గ్లాస్ లను ఒక ఆకృతిలోనికి చేర్చేందుకు ఎక్కువ పీడనంతో ప్రెషర్ కుక్కర్ ➤ మిగతా 4లో..

### ప్రమాద ఘటనపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

బూర్గుల శివారులోని సౌత్ గ్లాస్ కంపెనీ లో జరిగిన ప్రమాదం పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు.ప్రమాద ఘటనలో గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు..ప్రమాద స్థలాన్ని ఆదేశించాలని జిల్లా కలెక్టర్ ను సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి ఆదేశించారు. పోలీసు,అగ్నిమాపక,వైద్య బృందాలు సంఘటన స్థలంలోనే ఉండి సహాయక చర్యలు అందించాలని ఆదేశించారు.

## పాఠశాలల్లో ఉపయోగంలో లేని వస్తువులను వారం రోజుల్లో తీసేయండి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ రూరల్ జూన్ 28 (జనం సాక్షి)**
పాఠశాలల్లో ఉపయోగంలో లేని వస్తువులను వారం రోజుల్లో తీసివేయలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, మిషన్ భగీరథ ఇంటింటి సర్వేపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపిఓలు, ఎంఈఓలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ రాజ్ ఇఇలతో జూమ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పాఠశాలల్లో పేరుకుపోయిన పాత ఫర్నిచర్, పాడయిన వస్తువులు, పేరుకుపోయిన పుస్తకాలు, కాగితాలను వారం రోజుల్లో తొలగించి పాటశాలలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రహారి గోడలులేని పాఠశాలలకు ఇనుప కంచేతో ప్రహారీ ఏర్పాటుకు అంచనాలు రూపొందించాలని అధికారులకు సూచించా రు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టే పనుల్లో ఎలాంటి నాణ్యతలోపం ఉండకూడదని తెలిపారు. విద్యుత్ పనుల్లో భాగంగా తరగతులకు అనుగుణంగా ట్యూబ్ లైట్లు అమర్చాలని అధికారులకు సూచించా రు. అమ్మ ఆదర్శ పాఠశాలల మార్గదర్శకాలకు అనుగుణం గా సంబంధిత కంపెనీలకు సంబంధించిన ఫ్యానులను మాత్రమే అమర్చాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో చేపట్టిన పనులను



నాణ్యత పనులను తనిఖీ చేసేందుకు పరిశీలన అధికారులను, ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో చేపట్టక ముందు, పనులు చేసిన తర్వాత ఫోటోలు తీసి సమర్పించాలని కలెక్టర్ సూచించారు. కోడంగల్ మండలం గుండ్లకుంట పాఠశాలలో టాయిలెట్ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ సుధీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్, మండల ప్రత్యేక అధికారులు రామ్ రెడ్డి, దీపా రెడ్డి, సత్తార్ , మల్లేశం, వినయ్ కుమార్, గోపాల్, వీర భద్రరావు, ఎస్సీ కార్పొరేషన్ ఇడి బాబు మోజీస్ పాల్గొన్నారు.

## విజయవాడ నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలి

రాష్ట్ర మంత్రికి వినతిపత్రం అందజేసిన డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి, నవ జీవనరెడ్డి



2

## నీట్ అభ్యర్థులకు న్యాయం చేయాలి..

బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ ఇంటిముందు యువజన విద్యార్థి సంఘాల ధర్నా..

2



# సర్కార్ బడుల్లో సరైన సౌలతలు కల్పించండి

- **ఆర్డీవోకు వినతి పత్రం ఇచ్చిన ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం**



**చేవెళ్ల, జూన్28 (జనంసాక్షి) :** సర్కారు బడుల్లో సరైన సౌలతులు కల్పించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలోని ఏవోకు విద్యార్థుల సమస్యలు వెల్లడిస్తూ వినతిపత్రం అందజేశారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ బడులలో పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురుకుల, కేజీవిపి, మోడల్ పాఠశాలల్లో సరైన సదుపాయాలు లేక సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నాంన్నారు. విద్యాధికారులు నిర్లక్ష్యం వీడి ప్రభుత్వ బడుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలల్లోని ఫీజుల దోపిడీని అరికట్టాలి అన్నారు. యదేచ్ఛగా దుస్తులు పుస్తకాలు అమ్ముతున్న డిఈఓ, ఎంఈఓ లు నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరించడం సరికాదన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, విద్యాధికారులు విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్, రాష్ట్ర మీడియా కార్యదర్శి పానగారి యాదగిరి, జిల్లా అధ్యక్షులు బేగరి ప్రభాకర్, జిల్లా కోశాధికారి ఏంజాల వినోద్, చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కావలి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం

## పోరాడుతున్న నాయకుడు జగన్నాథం

### ఘనంగా రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం జన్మదిన వేడుకలు



మహేశ్వరం, జూన్ 28 (జనం సాక్షి) : నిత్య ప్రజా సమస్యల పైన సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం గా పోరాడుతు ఎంతో కృషిచేస్తున్న మహోన్నతమైన వ్యక్తి కౌలే జగన్నాథంఅని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ ప్రతినిధులు కొనియాడారు. కౌలే జగన్నాథం పుట్టినరోజు వేడుకలు ఆయన నివాసంలో అభిమానులు సంఘ ప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ ప్రెసిడెంట్గా ఎన్నో సమస్యలను పరిష్కరించి అందరికీ అండగా నిలిచారని అన్నారు.ఎన్నో నిరుపేద కుటుంబాలని ఆదుకుంటూ చక్కటి సలహాలను సూచనలు ఇస్తూ ఎంతో గణనీయమైన కీర్తిని సంపాదించుకున్నారని నిత్యం విశ్వబ్రాహ్మణుల జాతి అభివృద్ధి కోసం శ్రమిస్తున్న నాయకుడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశ్వబ్రాహ్మణ జాతి కి ఎలాంటి సమస్యలు ఎదురైన నేనున్నానంటూ తన సొంత ఖర్చులతో ఎన్నో కార్యక్రమాలకు ఎంతో ఓర్పుగా నేర్పుగా సమస్యలను పరిష్కరిస్తూ జాతికి అండగా నిలుస్తున్నారని తెలిపారు .అహర్నిశలు శ్రమిస్తున్న మన జాతిరత్నం ఆత్మీయుడ, హృదయ శీలుడు వయసును లెక్కచేయకుండా అనుక్షణం విశ్వబ్రాహ్మణుల జాతి అభివృద్ధి కోసం బాధ్యతగా క్రమశిక్షణతో నిస్వార్థంగా కృషి చేస్తున్న కౌలే జగన్నాథంకి పూల బొకేలు అందజేసి కాలువలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర మహిళా గౌరవ అధ్యక్షురాలు పట్నాల సావిత్రి, ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి , కోశాధికారి ఆవంచి మురళి,గౌరవాధ్యక్షులు చెన్నయ్య చారి , అధికార ప్రతినిధి పడాల సతీష్ చారి , రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ చారి గారు, లీగల్ అడ్వైజర్ పగిడాల భాస్కర చారి,ఉపాధ్యక్షురాలు ఇంద్రాల అశ్విని , అరుణ,, ఝన్సీ ,లక్మి , బోనాలఇందిర పాల్గొన్నారు.



## పేద విద్యార్థులకు రామకృష్ణారెడ్డి చేయూత

**రాజేంద్రనగర్ జూన్ 28 (జనం సాక్షి)**

పేద విద్యార్థులకు టిఆర్ఎస్ లీడర్ కె. రామకృష్ణారెడ్డి ఆర్థిక సహాయం చేసి మరో మారు తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. శుక్రవారం మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల పై చదువుల కోసం ప్రతి ఏటా కె.రామకృష్ణారెడ్డి హార్దిక చేయూత ఈ సంవత్సరం కూడా మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన భార్గవ శ్రీరామచంద్ర వర్మ 10 /10 జిపిఎ, భార్గవి 9.8 సిపిఎం సాధించిన విద్యార్థుకు చెరో రూ. 50 వేలు చెక్కులను విద్యార్థుల తల్లి తండ్రులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్ సమక్షంలో చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.



## 9వ వార్డులో పార్క్ పనుల పరిశీలన

**రాజేంద్రనగర్, జూన్ 28 (జనం సాక్షి)** నార్సింగి మున్సిపాలిటీ 9వ వార్డులో చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, కమీషనర్ ప్రవీణ్ రెడ్డి, కౌన్సిలర్ కొల్లూరు లక్ష్మి ప్రవళిక కిరణ్ లతో కలసి ట్రీ పార్కు, అరుణోదయ కాలని పార్కు పనులను పరిశీలించారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ పార్కులు ఎప్పటికి ప్రజలకు అందుబాటలో ఉండే విదంగా ఉండాలని, కమిషనర్ని, ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ వారిని పార్కుల పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్, ఇంజినీర్ విభాగం వారు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ సిద్ధం



### మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్

**రాజేంద్రనగర్, జూన్ 28( జనం సాక్షి) :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 22 వార్డులోని డీడీ కాలనీ,ఆదర్శ్ నగర్,వినాయక్ నగర్, గాయత్రీ నగర్ కాలనీలలో కుక్కల బెడద వున్నందున బ్లూ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో కుక్కలను పట్టించారు. వార్డు పరిధిలో ఎలాంటి సమస్యలున్న తనకు నేరుగా సంప్రదించాలని ఆయన కోరారు.

## పివి దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులుచిలుక ఉపేందర్ రెడ్డి**



**మహేశ్వరం, జూన్ 28 (జనం సాక్షి) :**
దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తెలుగు వ్యక్తి భారతరత్న పీవీ నరసింహారావు అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులుచిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం, ఆర్కే పురం డివిజన్ పరిధిలోని అల్కా పురి కాలనీ క్రాస్ రోడ్డు వద్ద భారత పూర్వ ప్రధాని, స్థితప్రజ్ఞుడు, బహుభాషా కోవిదుడు, నూతన ఆర్థిక విధానాల రూప శిల్పి, భారతరత్న స్వర్గీయ పివి నరసింహా రావు 103వ జయంతి సందర్భంగా ఆర్కే పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, బండి మధుసూదన్ రావ్ లు హాజరై ఆ మహనీయుని కాంస్య విగ్రహాన్నికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తలాటి రమేష్ నేత, బొడ్డుపల్లి మహేందర్, అల్లేటి కిరణ్ కుమార్, ముప్పిడి లింగ స్వామి గౌడ్, శేఖర్ ముదిరాజ్, రాజు నాయక్, పగుడాల శ్రీశైలం, జహంగీర్, నగేష్, ప్రేమ్ నాయక్, డాల్లీ, వంగాల శ్రీకాంత్ రెడ్డి, వట్టికోటి పాండు, అంజి, సంతోష్, బలరాజ్, శేఖర్ పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నాగారం ఏఈ కామేశ్వర రావు**

**కీసర, జూన్ 28 (జనంసాక్షి)**

11 కెవి భారతరత్న కాలనీఫీడర్ పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ కామేశ్వర రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఈ మేరకు విఆర్ఆర్ హెూమ్స్ ఫేస్ -1, 2 బాలాజీ నగర్, వాటర్ ప్లాంట్, విఆర్ఆర్ లక్ష్మీగన్నపతి గృహాలు, బండ్లగూడ మజీద్ రోడ్, లక్ష్మి నగర్, పల్లవి స్కూల్, సెయింట్ ఆడ్రూస్ స్కూల్, ఎల్ బి ఆర్ ఏ స్కూల ప్రాంతాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 1.30 వరకు విద్యుత్ సరఫరా ఉండదని, 11 కెవి శిల్పా నగర్ ఫీడర్ శిల్పా నగర్, మోడీ అపార్ట్మెంట్, లోటస్ కాలనీ, శివ సాయి కాలనీ, సత్యనారాయణ కాలనీ, బిబిసి కాలనీ నాగారంలోని సాయి వెంకటాద్రి కాలనీ, ఎస్సీ కాలనీ, శ్రీనివాస్ నగర్ కాలనీ, ఓం సాయి నగర్, అన్నపూర్ణ ఎన్క్లేవ్, కేబుల్ కాలనీ, బాల్ రాజ్ రెడ్డి నగర్, మల్లికార్జున నగర్ ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, 11 కెవి సత్యనారాయణ కాలనీ ఫీడర్, 11 కెవి శిల్పా నగర్ ఫీడర్, సాయి శ్రీజ ఎన్క్లేవ్, మాదిరెడ్డి మల్లారెడ్డి కాలనీ, గాంధీ నగర్, రవీంద్ర నగర్, గోపి కృష్ణ కాలనీ ఎమ్, సాయి సంజీవ నగర్, సాయి దుర్గా నగర్, అరవింద్ నగర్, మణి ఎన్క్లేవ్, ఎస్ ఎల్ ఎన్ కాలనీ, తివారి గార్డెన్ ఎన్క్లేవ్ , హనుమాన్ నగర్ కాలనీ, తూర్పు గాంధీ నగర్, నాగారంలోని రాంపల్లి ఎక్స్ రోడ్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 12.00 నుండి మధ్యాహ్నం 12.30 వరకు, 11 కెవి సాయిబాబా టెంపుల్ ఫీడర్ సాయిబాబా కాలనీ, తూర్పు గాంధీనగర్, ప్రశాంత్ నగర్, సాయిధరణి కాలనీ, రాజ్సుఖ్ నగర్, సాయిమహిమ కాలనీ, నేతాజీ నగర్, హనుమకొండ కాలనీ, తూర్పు హనుమాన్ నగర్, గౌరీ ఎన్క్లేవ్, లోకేశ్వర్ నగర్, నాగారంలోని అన్నపూర్ణ కాలనీ ప్రాంతాల్లో మధ్యాహ్నం 12.30 నుండి 1.00 గంటల వరకు, 11 కెవి గాంధీ నగర్ ఫీడర్ బిఎమ్ఆర్ ఎన్క్లేవ్, దత్తాత్రేయ కాలనీ శివ శక్తి కాలనీ, స్లన్ ఎస్ ఎల్ ఎన్ కాలనీ, వెస్ట్ గాంధీనగర్, శివాలయ్కి మొత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. నాగారంలోని ప్రధాన రహదారి, రాంపల్లి ఎక్స్ రోడ్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 1:00 నుండి మధ్యాహ్నం 1:30 వరకు,11 కెవి బాబు రెడ్డి కాలనీ ఫీడర్ శిల్ప నగర్, మోడీ అపార్ట్మెంట్, లావణ్య ఎన్క్లేవ్, ప్రగతి ఎన్క్లేవ్, చక్రదార ఎన్క్లేవ్, బాబు రెడ్డి కాలనీ లోటస్ కాలనీ, నాగారంలోని లక్ష్మీనగర్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 1.30 నుండి 2.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా ప్రణాళిక

**వాలిదాసు జగదీశ్వర్ గౌడ్**



**శేరిలింగంపల్లి, జూన్ 28 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రం తోపాటు శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం ఎంతో నిబద్ధతతో ముందుకు సాగుతుందని, ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులే ఇందుకు నిదర్శనమని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వర్క్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధి అంజయ్య నగర్ స్మశానవాటికను ఆయన పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్క ప్రణాళికతో గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటానన్నారు. మాదాపూర్, హాఫీజ్పేట్ డివిజన్ ల పరిధిలో మంజూరైన అభివృధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల అహర్నిశలు కృషి చేస్తామని ఆయన ధీమాను వ్యక్తం చేశారు. అంజయ్య నగర్ బస్తీ స్మశానవాటికలో నూతనంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను బస్తి నాయకులతో కలిసి జగదీశ్వర్ గౌడ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ గౌస్, నందు, విక్రమ్, యాదయ్య గౌడ్, వినోద్ యాదవ్, చంద్రకాంత్, మురళి, నర్సింహ, ఆంజనేయులు సాగర్, చెన్నయ్య, సుమన్, శివ, రాము, సురేష్, బాలరాజు, శివరాం, రవి పాల్గొన్నారు..



## మల్లారపు లక్ష్మీనారాయణకు పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువ

**కీసర, జూన్ 28 ( జనంసాక్షి) :** శ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ పుట్టినరోజు సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం వేద పండితులు స్వామి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలతో వేద ఆశీర్వచనం అందజేశారు. భక్తులకి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఈవిధ గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దలుపుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.







## పల్లవికిడ్జ్ రెడ్ కలర్ డే సెలబ్రేషన్స్..

**కీసర, జూన్ 28 (జనంసాక్షి)**
పల్లవికిడ్జ్ నాగారంలోని పల్లవి గ్రూప్ అఫ్ స్కూల్స్ నేతాజీ నగర్ కాలనీలో నూతన బ్రాంచ్ ప్రారంభమైంది అన్ని ప్రిన్సిపాల్ రంజిత్ కుమార్ తెలిపారు. శుక్రవారం విద్యార్థులకు రెడ్ కలర్స్ డే ను పల్లవికిడ్జ్ నాగారం లోని పల్లవి గ్రూప్ అఫ్ స్కూల్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమం లో కో ఆర్డినేటర్ ఆర్ కె గుప్త, సెంటర్ హెడ్ శ్రీలత, టీచర్స్ వైష్ణవి, మోనికా, ప్రజ్ఞ, దివ్య, మనసా, పాల్గొన్నారు.

## ఈనెల 30న ఓనస్ ఆస్పత్రిలో అత్యాధునిక కార్డియాలజీ విభాగం ప్రారంభం

**ఆస్పత్రి ఎండీ డాక్టర్ బాలరాజు నాయుడు**



**ఎల్బీనగర్ ,జూన్ 28 (జనం సాక్షి)**
నగరంలోని చంపాపేట ప్రాంత వాసులకు అత్యున్నత స్థాయి గుండె వైద్య చికిత్సలు అందించేందుకు ఓనస్ రోబోటిక్, కార్డియాక్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో కొత్తగా అత్యాధునిక కార్డియాలజీ విభాగాన్ని ఆదివారం ప్రారంభిస్తున్నట్లు ఆస్పత్రి వ్యవస్థాపకుడు, ఎండీ డాక్టర్ బాలరాజు నాయుడు విలేకరుల సమావేశంలో తెలిపారు. "ఈ విభాగంలో అత్యాధునిక సాంకేతికత అందుబాటులో ఉంది. అత్యంత నైపుణ్యం కలిగిన కార్డియాలజిస్టులు, నర్సులు, టెక్నీషియన్ల బృందంతో ఇక్కడ అత్యుత్తమ స్థాయి చికిత్సలను రోగులకు అందిస్తారు. ఇక్కడ అత్యాధునిక క్యాథ్ ల్యాబ్, ఇమేజింగ్ పరికరాలు, ప్రత్యేకమైన కార్డియాక్ సర్జరీ సూట్లు తదితరాలు ఉన్నాయి. రోజువారీ పరీక్షలతో పాటు నాన్ ఇన్వేజివ్ చికిత్సలు, సంక్లిష్టమైన గుండె శస్త్ర చికిత్సలు, ఇంటర్వెన్షనల్ ప్రొసీజర్లు అన్నీ ఇక్కడ అందుబాటులో ఉంటాయి. ఇప్పటివరకు ఈ ఆస్పత్రిలో 6,500కు పైగా శస్త్రచికిత్సలు చేసి, 1.35 లక్షల మంది రోగులకు చికిత్సలు అందించాము" అని ఆయన చెప్పారు. ఆదివారం నాటి కార్యక్రమంలో తెలంగాణ ప్రణాళికా మండలి వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డి, తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ ఎండీ ఎన్.ప్రకాష్ రెడ్డి ఐపీఎస్, యాకుత్పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మెరాజ్, మలక్పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. గౌరవ అతిథులుగా ఐఎస్ సదన్ కార్పొరేటర్ శ్వేతా మధుకర్ రెడ్డి, ఐఎస్ సదన్ మాజీ కార్పొరేటర్ స్వప్నా సుందర్ రెడ్డి, చంపాపేట కార్పొరేటర్, బీజేపీ ఎల్బీనగర్ కన్వీనర్ వంగా మధుసూదన్ రెడ్డి, పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న మేయర్ దంపతులు



**రాజేంద్రనగర్ జూన్ 28 (జనం సాక్షి) :** బండ్లగూడ జాగీర్ ఓల్డ్ విలేజ్లోని శ్రీ మహా కాలేశ్వర సమేత బుజిలి మహంకాళి దేవాల ప్రథమ వార్షికోత్సవం శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఆది శంకరాచార్య హంపి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి మహా స్వామి పర్యవేక్షణలో జరుగగా బండ్లగూడ జాకీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్ గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరికృష్ణ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విజయవాడ నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలి

### రాష్ట్ర మంత్రికి వినతిపత్రం అందజేసిన డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, నవజీవనరెడ్డి



**ఎల్ బి నగర్ జూన్ 28(జనం సాక్షి )**
మాదాపూర్ హైటెక్స్లో తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి , సినిమాటోగ్రఫీ శాఖ కార్యలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మరియు హాయతనగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కలిసి వినతిపత్రం అందించారు. విజయవాడ నేషనల్ హైవే రోడ్డు అభివృద్ధిలో భాగంగా దుర్గా విలాస్ హెూటల్ నుండి హయత్ నగర్ వరకు నిర్మిస్తున్న అండర్ పాస్ రోడ్డు నిర్మాణం వలన ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను మంత్రికి వివరించారు అనంతరం పరిష్కారం చూపాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విజయవాడ నేషనల్ హైవే రోడ్డు అభివృద్ధిలో భాగంగా స్థానికంగా నిర్మిస్తున్నటువంటి అండర్ పాస్ రోడ్డు నిర్మాణ విషయంలో స్థానికంగా ఉండే కార్పొరేటర్ల సమక్షంలో ప్రజల అభిప్రాయాల సేకరణ కొరకు అధికారులు పర్యటించి అక్కడ జరుగుతున్న పనులను పర్యవేక్షించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శాఖ అధికారి ధర్మారెడ్డి ని ఆదేశించారని వారు తెలిపారు.
విజయవాడ నేషనల్ హైవే రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి కాలనీలకు అనుగుణంగా కనెక్టివిటీ రోడ్లను దుర్గా విలాస్ హెూటల్, ఫనామా నుండి హయత్ నగర్ వరకు పలు చోట్ల యు టర్న్లు ఉండే విధంగా ప్రణాళికలు చేపడతామని రాష్ట్ర మంత్రి అధికారులు తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా ఉండే కమర్షియల్ షెటర్ల వ్యాపారులకు జీవన ఉపాధి డిస్టర్బ్ కాకుండా మరియు స్థానికంగా ఉండే ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికలు చేపడతారని అన్నారు. వివరించిన పలు సమస్యల పై రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సానుకూలంగా స్పందించారని ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విజయవాడ నేషనల్ హైవే రోడ్డు అభివృద్ధి పనులు జరుగుతాయని ఆయన పేర్కొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ రెడ్డి, ఆర్ అండ్ బి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కాలే యాదయ్య కాంగ్రెస్ పార్టీలోకి రావడాన్ని వ్యతిరేకిస్తూ ఆమరణ నిరాహార దీక్షలు

### కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్



**నవాబుపేట జూన్ 28 (జనం సాక్షి) :**
చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం సమంజసం కాదని నిరసనగా ఆమరణ నిరాహార దీక్షలు చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ పేర్కొన్నారు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం ఉదయం 10 గంటలకు నవాబుపేట మండల కేంద్రంలో ఆమరణ నిరాహారలి దీక్షకు కూర్చోబోతున్న నవాబుపేట మండలకాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదయ్య ను పార్టీలోకి చేర్చుకోవడం పై పునరాలోచించుకోవాలి గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఎన్నో రకాలుగా హింసించిన కాలే యాదయ్య ని పార్టీలోకి చేర్చు కోవడంలో పునరాలోచించుకోవాలి చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి కార్యకర్తల అభిప్రాయాలు మనోభావాలను అధిష్టానం పరిగణలోకి తీసుకోవాలి. రేపు ఉదయం 10 గంటలకు నవాబుపేట మండల కేంద్రంలో ఆమరణ నిరాహార దీక్షకు కూర్చోవడం జరుగుతుంది అధిష్టానం పునరాలోచించుకోవాలి ఈ ఆమరణ నిరాహార దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు

### శంషాబాద్ జోన్ డిసిపి రాజేష్ కి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**శంషాబాద్, జూన్ 28 (జనంసాక్షి) :**
శంషాబాద్ జోన్ డిసిపి బి రాజేష్ కి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి చిలకమర్రి మహేందర్ ముదిరాజ్. వైస్ ప్రెసిడెంట్ జీవన్ గౌడ్, డిసిసి జనరల్ సెక్రెటరీ ప్రభాకర్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి జిల్లా ఆనంద్, ఎస్టీ సెల్ సెక్రెటరీ రవి నాయక్, యూత్ కాంగ్రెస్ దేవేందర్ నాయక్, మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్, ఉప సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన లైజాల్ 'టెస్ట్ వాట్ యూ ట్రస్ట్' ఛాలెంజ్

**ఖైరతాబాద్, జూన్ 28 (జనం సాక్షి) :** తమ 'టెస్ట్ వాట్ యూ ట్రస్ట్' సవాలు విజయవంతంగా ముగి సిందని భారత దేశపు నెం.1 ఫ్లోర్ క్లీనర్ లైజల్ రీజ నల్ మార్కెటింగ్ డైరెక్టర్ సౌరభ్ జైన్ శుక్రవారం ఒ క ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడు తూ ..శాస్త్రీయమైన పరీక్ష కోసం ఇళ్లను శుభ్రం చేయడా నికి వారు విశ్వసించే ఫినైల్ బ్రాండ్స్ ను నామినేట్ చేయవలసిందిగా మార్చిలో ప్రారంభిం చబడిన కాంపైన్ వినియోగదారులను ఆకట్టుకుం దని అ న్నారు. లైజాల్ కు వ్యతిరేకాం ఈ ఫినైల్ బ్రాండ్స్ యొక్క క్రిములను చంపడం, పరిశు భ్రపరి చే సామ ర్థ్యాలను పోల్చడమే ఈ సవాలు లక్ష్యం, దేశ వ్యా ప్తంగా 2 లక్షల మంది వినియోగదారుల నుండి వచ్చిన ఎంట్రీస్ తో ఈసవాలుకు అనూహ్య మైన ప్రతిస్పందన లభించిందన్నారు. దీనికి విజ య్ వర్మ బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్నారని తెలి పారు.

# అక్షర కౌముది సంస్థ ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ

**మల్కాజిగిరి, జూన్28 (జనంసాక్షి)**
సమాజ సేవలో అక్షర కౌముది సంస్థ ఎప్పుడు ముందుంటుందని, విద్యార్థుల భవితను నిర్దేశించే శక్తి కేంద్రాలు పాఠశాలలని అక్షర కౌముది సంస్థ అధ్యక్షురాలు తులసి విజయ లక్ష్మీ పేర్కొన్నారు.శు క్రవారం అక్షర కౌముది సంస్థ దాతలు త్రి శక్తి సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో నేరేడ్ మెట్ జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులకు దాతల సహకారంతో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉభయ సంస్థల అధ్యక్షులు తులసి విజయ లక్ష్మీ , సూర్య కుమారి మాట్లాడుతూ.తమ సంస్థ గత ఐదు సంవత్సరాలుగా సాహిత్య ,సామాజిక సాంస్కృతిక రంగాల్లో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్స్ అందచేసామని అన్నారు.సంస్థ ఆధ్వర్యంలో ఇక ముందు విద్యార్థుల కు అనేక పోటీ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమ తులు అందజేస్తూ విద్యార్థులను ప్రోత్సహించే అనేక కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 350 మంది విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల అందజేశామని తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది పేద విద్యార్థులు




ఉంటారు వారికి ప్రభుత్వం పరంగా కొన్ని సదుపాయాలు ఉన్నప్పటికీ ఇంకా మెరుగైన విద్యను విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో అక్షర కౌముది సంస్థ, త్రిశక్తి సేవా సమితి వంటి అనేక స్వచ్ఛంద సంస్థలు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం మరియు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల ప్రతిభ ను వెలికతీసేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టడం హర్షనీయమని అన్నారు.
ఈ కార్యక్రమంలో అక్షర కౌముది సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తులసి వెంకట రమణా చార్యులు కార్యవర్గ సభ్యులు బచ్చలి మాధవి,సూర్య కుమారి శ్రీనివాస రావు,రామసాయి బాబు, గాయత్రి, లలిత రేణుక,జివి రమణ,తెనాలి శేష కుమార్, సమయ, జ్యోతి, సీత, పావని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, ఉపాధ్యాయు లు రాజేశ్వరి,అరుణ, రాజ్య లక్ష్మి,కిరణ్మయి, మల్లయ్య, రాజ శేఖర్, ఆనంద్ బాబు, పుష్ప లత, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు అండగా ఉంటుంది



**కుత్బుల్లాపూర్ జూన్ 28 (జనం సాక్షి) :**
ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదల పాలిట వరంగా ఉందని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ కు చెందిన సుదీప్ గత కొన్ని సంవత్సరాలుగా గుండె జబ్బుతో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. హార్దిక స్తోమత లేకపోవడంతో చికిత్స భారంగా మారిందని బాధితుని తండ్రి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమంత రెడ్డిని కలిసి తన బాధను విన్నవించుకున్నాడు. వెంటనే స్పందించిన హనుమంత రెడ్డి రాష్ట్ర మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ద్వారా సీఎం సహాయ నిధి నుండి చికిత్స నిమిత్తం రెండు లక్షల 50 వేల రూపాయల ను మంజూరు చేపించి బాచుపల్లి లోని కార్యాలయంలో మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ పా, మాజీ కౌన్సిలర్ రషీద్, సిద్దయ్య, సుద్దనోల్ల సంజీవరెడ్డి, గారె వినోద్, ఎండి రజాక్, దినేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెగిపడ్డ వలస “”కార్మికుల శరీర భాగాలు..

మాదిరిగా పనిచేస్తుంది.అనుకోకుండా కంప్రెసర్ కు డోర్ లాక్ పడక పోవడంతో కంప్రెసర్ ప్రెషర్ ఎక్కువ కావడంతో భారీ శబ్దంతో పేలింది.. దీంతో అక్కడ పని చేస్తున్నఆరు మంది మరణించగా వారి శరీర భాగాలు గుర్తుపట్టా దానికి వీలుకాకుండా ఉన్నాయి.శరీర భాగాలు చల్లా చదురుగా కళ్ళు ఒక వైపు,చేతులు ఒకవైపు పడి ఉన్నాయి.గాయపడ్డ మిగతా వారిని షాద్ నగర్ లోని ప్రయివేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.మృతి చెందిన వారిలో బీహార్ రాష్ట్రానికి చెందిన చిత్తరంజన్ (25),రామ్ ప్రకాష్ (45),రావుకాంత్ (25),రోషన్ (36) లు స్పాట్ లోనే చనిపోగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన రామ్ ఆశిష్ (30) తదితరులు మరణించారు.

**ఘటనకు బాధ్యులైన అధికార యంత్రాంగం పై చర్యలు తీసుకోవాలి...**
బూర్గుల గ్రామ శివారులో ఉన్న సౌత్ గ్లాస్ పరిశ్రమలో గ్యాస్ బ్లాస్ట్ జరిగిన ఘటనపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని బాధ్యులైన అధికార యంత్రాంగం పై చర్యలు తీసుకోవాలని పాలమూరు అధ్యయన వేదిక రాష్ట్ర కన్వీనర్ రాఘవ చారి అన్నారు.బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకొని వారి



కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఘటన జరిగినప్పుడు స్పందించడం బాధిత కుటుంబాలను పరామర్శించడం కాదని,ప్రమాదం జరగకముందే నివారణ చర్యలు చేపట్టాలని,కార్మికులకు అన్నిరకాల రక్షణ కవచాలు,సేఫ్టీ పరికరాలు ఇవ్వాలని ఇతర రాష్ట్రాల కార్మికులను తెచ్చి వెట్టి చాకిరి చేయిస్తున్నారని స్థానిక పరిశ్రమలలో స్థానిక కార్మికులకు అవకాశాలు కల్పిస్తే ఇంత పెద్ద ప్రమాదాలు జరగకపోవచ్చు అని అన్నారు..

## ఘనంగా శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు

**ఎల్బీనగర్, జోన్ 28( జనం సాక్షి) :**
దిల్షుక్నగర్ గడ్డన్నారం క్షేత్రం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలు చైర్మన్ పూర నరసింహ గుప్త ఆధ్వర్యంలో వేదంపండితుల సమక్షంలో ఘనంగా జరిగాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు జరిగన పూజ కార్యక్రమం లో పుర్ణహుతి హెూమము ,



సత్యనారాయణ స్వామి పంచామృతాలు 108 కలిశాలతో అభిషేకము, చక్రస్నానము, సాయంత్రం బేరి పూజ 12 రకముల ప్రసాదములచే స్వామి వారికీ నైవేద్యం, భక్తులకు ప్రసాదము తధనంతరము తీర్ధ ప్రసాదము అన్నప్రసాదము వినియోగించడ మైనది. ఈ పూజాలలో ఛైర్మెన్ పూర నరసింహ గుప్తా,కోశాధికారి మార్గం రమేష్, మాజీ చైర్మన్ సూరిసెట్టి వీరేశం, బచ్చు సత్య నారాయణ, వైస్ ఛైర్మెన్ పాల్థి శ్రీనివాస్,. ఈ కార్యక్రమంలో సలహాదారులు మాజీ ఛైర్మెన్ రమణయ్య,, చిదర నాగేందర్, ప్రొద్దుటూరి కుమారస్వామి, వక్కలంక శ్రీనివాస్ రావు, మహిళలు అధిక సంఖ్యలో పాలుగోన్నారు.

## టిజిడబ్ల్యుఆర్ డిగ్రీ మరియు పీజీ కళాశాల జగద్గిరిగుట్ట (షామీర్పేట్) డిగ్రీ కాలేజీలో చేరేందుకు దరఖాస్తులు ప్రారంభం



**శామీర్ పేట్ (జనం సాక్షి ):**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాల (శామీర్ పేట్ ) జగద్గిరిగుట్ట కళాశాలలో బికం బిఎ, బికం సిఎ, ఎంపీసీ, ఎమ్మెస్ సిఎస్, ఎంజడ్సి, బిజడ్సి, ఎం ఎస్డిఎస్, బిఎస్సి హానార్స్లో విద్యార్థులు నచ్చిన గ్రూపులో చేరాలని దీనికిగాను ఇంటర్ పాస్ అయ్యి ఉన్న ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థినిలు నేరుగా కళాశాలకు వచ్చి మీకు నచ్చిన గ్రూపులో చేరవలసిందిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ ఒక ప్రకటనలో తెలిపారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన రాజేశ్వారమ్మ

**దోమ జూన్ 28( జనం సాక్షి)** పరిగి పట్టణ ప్రాంతంలో గల ఏబిఎస్ ప్లాజా ఫంక్షన్ హాల్లో మోత్కూర్ గ్రామనికి చెందిన కీ.శే. మహమ్మద్ ఖాజా పాషా గారి చిన్న కుమారుడైన మహమ్మద్ అక్బర్ వివాహంనకు హాజరై ఆశీర్వదించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు శ్రీమతి శ్రీ రాజేశ్వరమ్మ.ఈ కార్యక్రమంలో రామకృష్ణ ధనేశ్వర్, శాంత్ కుమార్, ఆనంద్,లింగయ్య,సురేష్, ఖలీల్,రియాజ్,ఖదీర్, దస్తగిరి,అక్బర్,వెంకటయ్య, గ్రామస్తులు



## కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహనా సదస్సు

**బిజెపి భువనగిరి పార్లమెంట్ లీగల్ సేల్ కన్వీనర్ అడ్వకేట్ విజయ్ నాయక్**

**ఇబ్రహీంపట్నం,జూన్ 28(జనం సాక్షి)** కొత్త క్రిమినల్ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని బిజెపి భువనగిరి పార్లమెంట్ లీగల్ సెల్ కన్వీనర్ అడ్వకేట్ విజయ్నాయక్ అన్నారు. శుక్రవారం విలేకరుల తో విజయ నాయక మాట్లాడుతూ.. అమల్లోకి వచ్చిన క్రిమినల్ చట్టాలపై అవగాహనా కల్పించాలానే ముఖ్య వుద్దేశ్యంతో ఫోరమ్ ఫర్ నేషనలిస్ట్ తింకర్స్ వారి ఆధ్వర్యంలో జూన్ 30వ తేది ఆదివారం రోజున కేశవమేమోరియల్ కాలేజీలోని సర్దార్ పటేల్ ఆడిటరి యం, నారాయణగుడలో ఈ సదస్సును ఏర్పాటు చేశా



రు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కేంద్ర మంత్రి జీ.కిషన్ రెడ్డి, హైకోర్టు న్యాయమూర్తులు కే. సురేందర్, జస్టిస్ మాదవి దేవి, జస్టిస్ లష్మినారాయణ, కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహనా కల్పించనున్నారు.. కావున ఈ సదావకాశాన్ని న్యాయవాదులు, లా విద్యార్థులు యువకులు ఉపయోగించుకోగలరని కోరారు.

## కొడంగల్ లో తైబజార్ వేలం దక్కించుకున్న సయ్యద్ నాసేర్ హుస్సేన్




**కొడంగల్ జూన్28(జనం సాక్షి)** వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణ కేంద్రంలో మున్సిపాలిటీ కార్యాలయంలో వారాంతం సంత తైబజార్ వెలని మున్సిపల్ చైర్మన్ ఆర్. జగదీశ్వర్ రెడ్డి,కమిషనర్ బలరాం నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.వేలంలో పట్టణ కేంద్రానికి చెందిన సయ్యద్ నాసేర్ హుస్సేన్ అత్యధికంగా వేలంపాట పడి 4 లక్షల 97 వేలకు దక్కించుకున్నాడు.వేలం దక్కించుకున్న సయ్యద్ నాసేర్ మున్సిపల్ కార్యాలయం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఓపెన్ టెక్స్ ఆధ్వర్యంలో ఉచిత బ్యాగుల పంపిణీ

**రాజేంద్రనగర్ జూన్ 28(జనం సాక్షి) :**
పేద విద్యార్థులు చదువులో ఎలాంటి ఒత్తిడి లేకుండా ఉండేందుకు ఓపెన్ టెక్ట్ కంపెనీ వారు మణికొండ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఓపెన్ టెక్ట్ మేనేజింగ్ సంగీత, డైరెక్టర్ మణికొండ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కె.



రామకృష్ణారెడ్డి బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగ్య నాయక్ , నాయకులు గంగాధర్, ఏర్పుల కుమార్, యూత్ ఫర్ సేవ ఎన్జిఓ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.